# అంతర్జాతీయ సదస్సుకు గుంజీళ్ల మాస్టర్ జీవన్‌రావు

**అభినందించిన జిల్లా జడ్జి కుంచాల సునీత**

కంఠేశ్వర్, అక్టోబర్ 15: ఉద్యోగ విరమణ చేసిన పదేండ్ల తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే అంశాలపై పరిశోధనలు చేయడం గొప్ప విషయమని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. ఈనెల 21, 22 తేదీల్లో హరిద్వార్‌లోని గురుకుల కంఢ్రి విశ్వవిద్యాలయంలో యోగాతో కృత్రిమ మేధ ఏకీకరణ అనే అంశంపై నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు గుంజీళ్ల మాస్టర్‌గా పేరొందిన అందె జీవన్‌రావు ఎంపికయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో 'సూపర్ బ్రెయిన్ యోగా లీవరేజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ సుపీరియర్ ఇంటలెక్ట్ అండ్ వెల్ బీయింగ్' అనే అంశంపై జీవన్‌రావు తన పరిశోధన పత్రాన్ని సమర్పించి ప్రసంగించనున్నారు. పరిశోధన పత్రం ప్రతిని మంగళవారం అందె జీవన్ రావు జిల్లా జడ్జీ కుంచాల సునీతకు అందజేయగా అభినందించారు.



పరిశోధనా పత్రాన్ని జిల్లా జడ్జికి అందజేస్తున్న జీవన్‌రావు

## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం ఘటనపై సీపీ ఆరా

వినాయక నగర్, అక్టోబర్15: జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఆటో డ్రైవర్ శ్రీనివాస్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని పోలీసుల ఎదుట నిప్పంటించుకున్న ఘటనపై పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సీరియస్‌గా స్పందించారు. ఆటోను పోలీసులు సీజ్ చేయడంతోనే మనస్తాపానికి గురైన ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తు తెలియని వ్యక్తులు పోలీస్ కమిషనర్‌కు మేసేజ్ చేసినట్లు తెలిసింది. దీంతో ఆయన టూ టౌన్ ఎస్సై యాసిర్ ఆరాఫత్‌కు నేరుగా ఫోన్ చేసి ఆరా తీశారు. ఇది వాస్తవం కాదని సదరు ఎస్సై సీపీకి వివరణ ఇచ్చారు. పూర్తి సమాచారం తనకు అందజేయాలని ఏసీపీ రాజా వెంకటరెడ్డిని సీపీ ఆదేశించారని సమాచారం. సీపీకి తప్పుడు మేసేజ్ పంపిన వారి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

**ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు**

విధి నిర్వహణలో ఉన్న పోలీసుల పైకి మద్యం మత్తులో ఆటోను తీసుకొచ్చిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై రెండో టౌన్ ఏఎస్సై రామకృష్ణ ఫిర్యాదు చేశారు. ఆటోతో తనను ఢీ కొట్టడంతో తన కాలికి గాయాలైనట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాసిర్ ఆరాఫత్ వెల్లడించారు.

## సిలిండర్లు, బియ్యం దొంగల రిమాండ్

రుద్రూర్, అక్టోబర్15: మండల కేంద్రంలో దసరా రోజు చోరీ చేసిన ఇద్దరు నిందితులను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. అంబేద్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో రెండు సిలెండర్లు, బియ్యం చోరీకి గురి కాగా అంగన్‌వాడీ టీచర్ గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. నిందితులను గుర్తించి మంగళవారం సిలిండర్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## దుబాయిలో ఒకరి మృతి

ఇందల్వాయి, అక్టోబర్ 15: చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన బడాల శ్రీనివాస్ గతనెల 29న గల్ఫ్‌లో మృతి చెందాడు. నెలరోజుల క్రితం గల్ఫ్ వెళ్లిన శ్రీనివాస్ అనారోగ్యంతో అక్కడే మృతి చెందాడని, బుధవారం మృతదేహం స్వగ్రామానికి రానున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## డీజే నిర్వాహకులకు జైలు శిక్ష

వినాయక్‌నగర్, అక్టోబర్ 15: నిబంధనలు ఉల్లంఘించి డీజే నిర్వహించిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ మంగళవారం తీర్పు వెలువరించారని నిజామాబాద్ వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. లైసెన్స్ లేని వ్యక్తులకు సౌండ్ సిస్టంను అద్దెకు ఇచ్చిన వాంకాడే ఓం ప్రకాశ్, ముందెద్దుల విజయ్ కుమార్‌పై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల కేసు నమోదు చేశారు. ముందెద్దుల విజయ్ కుమార్‌కు రెండు రోజులు, వాంకాడే ఓంప్రకాశ్‌కు ఒక రోజు జైలు శిక్ష విధిస్తు కోర్టు తీర్పు ఇచ్చింది.


BLOCK BUSTER నేడే చూడండి




శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి




సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15PM
శశికళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
లక్ష్మీకళామందిర్ 70 ఎ/సి - అల్వాల్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

THE BEST FAMILY ENTERTAINER




సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.30PM
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP